జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త. కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com

www.jatheeyavaartha.com

# జాతీయ వార్త

తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 22-7-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 402 పేజీలు: 4 వెల : రూ.7


## సమయానికి రారు..




# అందుబాటులో ఉండరు!

**సరుబుజ్జిలి/శ్రీకాకుళం, జూలై 21 (వార్త):** జిల్లాలోని పలు మండల తహశీల్దార్లు సకాలంలో రెవెన్యూ కార్యాలయానికి రావడం లేదు. ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళతారో ఆ పెరుమాళ్‌కే ఎరుక. చాలామంది మండల రెవెన్యూ అధికారులు ఇతర ప్రాంతాల నుంచి పనిచేసే చోటకు రాకపోకలు చేస్తుంటారు. తహశీల్దార్లు కొందరు కార్లలో, మరికొందరు బస్సులు నిత్యం వస్తుంటారు. వీరిని చూసి మండల కార్యాలయాల సిబ్బంది సైతం ఇదే తంతు. పదకుండు గంటల వరకూ మండల రెవెన్యూ




* నిత్యం ఇతర ప్రాంతాల నుంచి కార్యాలయానికి కొందరు తహశీల్దార్ల రాకపోకలు * వీరిని చూసి మిగతా సిబ్బంది ఇదే తంతు * పనుల కోసం వచ్చే వారు కార్యాలయం వద్ద పడిగాపులు * ప్రశ్నిస్తే పనులు నిలిచిపోతాయని నోరుమూసుకుంటున్న ప్రజలు * అంతా మా ఇష్టంలా వ్యవహరిస్తున్న కొందరు రెవెన్యూ అధికారులు, సిబ్బంది * అడిగితే ఫీల్డ్ అంటారు మరికొందరు

కార్యాలయాల్లో సీట్లు ఖాళీగా ఉంటున్నాయి. ఒకరిద్దరు మినహా మిగతా ఎవరూ ఉండడం లేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులదీ ఇదే తంతు. మండల తహశీల్దార్ రావడానికి ఓ ఐదు నిమిషాల ముందు కార్యాలయానికి వచ్చి హడావుడి చేస్తుంటారు. పలు పనుల కోసం వచ్చేవారు, అర్జీలు ఇచ్చేందుకు వచ్చిన వారు సైతం అధికారుల రాకకోసం కార్యాలయం ఆవరణలో చెట్టునీడన పడిగాపులు కాయాల్సివస్తోంది. ఎవరైనా ప్రశ్నిస్తే పనులు నిలిచిపోతాయోమోనని భయంతో నోరు మెదపడం లేదు. ఎవరైనా ఒక వేళ ప్రశ్నిస్తే ఫీల్డ్‌కు వెళ్లామనే సమాధానం వస్తోంది. దీంతో మనకెందుకులే అన్న రీతిలో మౌనం వహిస్తున్నారు. ఆదర్శంగా ఉండాల్సిన వారే ఇలా ఆలస్యంగా వస్తే దిగువ సిబ్బంది ఏవిధంగా పనిచేస్తారని పలువురు వాపోతున్నారు. జిల్లా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మండల అధికారుల తంతు సాగుతోందన్న విమర్శలు కూడా ఉన్నాయి.



# సిక్కోలులో.. హరిహర వీరమల్లు సందడి

* శ్రీకాకుళం చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా బైక్ ర్యాలీ
* ర్యాలీని ప్రారంభించిన అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను
* తరలివచ్చిన మెగా ఫ్యామిలీ అభిమానులు



**శ్రీకాకుళం, జూలై 21 (వార్త):** సిక్కోలులో హరిహర వీరమల్లు సినిమా సందడి మొదలైంది. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తొలిసారిగా నటించిన పాన్ ఇండియా మూవీ ఈనెల 24న విడుదల కానున్న సందర్భంగా చిరంజీవి యువత ఆధ్వర్యంలో సోమవారం శ్రీకాకుళం నగరంలో మెగా బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయం వద్ద అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ప్రారంభించారు. అరసవల్లి నుంచి పసగాడ సూర్యనారాయణ మిల్లు జంక్షన్ , ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల రోడ్డు, సూర్యమహల్ జంక్షన్, జి.టి.రోడ్డుల మీదుగా ఎస్.వి.సి థియేటర్ వరకూ ఈ ర్యాలీ కొనసాగింది. ఈ ర్యాలీలో మెగా ఫ్యామిలీ అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను మాట్లాడుతూ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన పాన్ ఇండియా మూవీ హరిహర వీరమల్లు సూపర్ హిట్ అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు మెగా ఫ్యామిలీ అభిమానులు ఎప్పుడెప్పుడు పవర్ స్టార్ సినిమా విడుదలవుతుందని ఎదురు చూస్తున్నారన్నారు. హరిహర వీరమల్లు సినిమా విడుదల రోజు పవన్ ఫ్యాన్స్‌కి పండుగేనని తైక్వాండో శ్రీను అన్నారు. కార్యక్రమంలో ఉత్తరాంధ్ర చిరంజీవి యువత నాయకుడు వైశ్యరాజు మోహన్, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం ప్రతినిధులు కిరణ్ రెడ్డి, తేజ, బాబా, చంటి, సంతోష్, చంటి, రామ్ చరణ్ యువ శక్తి జిల్లా అధ్యక్షులు మజ్జి గౌతమ్, సిద్ధూ, ఖాన్, బాలాజీ, ఆలిండియా అల్లు అర్జున్ ఫ్యాన్స్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా శాఖ అధ్యక్షుడు పుక్కళ్ళ నవీన్, కెల్ల గిరి, తాలాడ శేఖర్, పవన్ రాయల, నవీన్, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, జిల్లా వరుణ్ తేజ అభిమాన సంఘ అధ్యక్షుడు శీర రాజు, మెగా ఫ్యామిలీ అభిమానులు అబ్బాస్, మహేష్, పంకు మురళీ తదితరులు పాల్గొన్నారు.

## పాతనిమ్మతొర్లాడ వద్ద ఇసుక ర్యాంపును

# నిలిపివేయండి

* అధికారులను ఆదేశించిన శ్రీకాకుళం ఆర్డీవో
* ఇసుక ర్యాంపు వల్ల తాము పడుతున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి గ్రామస్థులు
* రెండు గ్రామాల మధ్య చిచ్చు పెట్టిన ర్యాంపు



**ఆమదాలవలస, జూలై 21 (వార్త):** పాతనిమ్మతొర్లాడ వద్ద నాగావళి నది ఇసుక ర్యాంపును తదుపరి ఆదేశాలు వచ్చే వరకూ నిలుపుదల చేయాలని శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష నిర్వాహకులను సోమవారం ఆదేశించారు. ఇసుక తరలింపు విషయంలో రెండు గ్రామాల మధ్య ఆదివారం చిచ్చురేగింది. ఇది మరింత పెరగకముందే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామం నుంచి ఇసుక లారీలు వెళ్లడంతో ఇబ్బందులు పడుతున్నామని, నది నుంచి గ్రామానికి రహదారి ఏర్పాటు చేయవద్దని నిమ్మతొర్లాడ వద్ద గ్రామస్థులు ర్యాంపు యాజమాన్యాన్ని అడ్డుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఘర్షణ కూడా చోటుచేసుకుని పలువురికి గాయాలు కూడా అయ్యాయి. ఆమదాలవలస ఎస్సై బాలరాజు గ్రామస్థులకు నచ్చజెప్పడమే గాకుండా ఉన్నతాధికారుల దృష్టికి సైతం తీసుకువెళ్లారు. కలెక్టర్ ఆదేశాలతో సోమవారం శ్రీకాకుళం ఆర్డీవో సాయిప్రత్యూష, నీటిపారుదల శాఖ ఈఈ పొన్నాడ సుధాకర్, ఆమదాలవలస తహసీల్దార్ రాంబాబు ఈ ఇసుక ర్యాంపును పరిశీలించారు. అనంతరం గ్రామస్థులతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో శ్మశాన వాటిక, పశువుల మేత ప్రదేశం, యువకులు ఆటలాడు కునేందుకు ఉపయోగిస్తున్నామని, ఈ ప్రదేశం మధ్య నుంచి వాహనాల రాకపోకలకు రోడ్డు ఏర్పాటు చేయడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ర్యాంపు సమస్య కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు.

## కొత్తూరులో దళిత డప్పు కళాకారుల ర్యాలీ

**కొత్తూరు, జులై 21 (వార్త):** దళిత డప్పు కళాకారులకు ప్రభుత్వం అందిస్తున్న పెన్షన్‌ను పెంచాలని కోరుతూ, సోమవారం కొత్తూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో దళిత డప్పు కళాకారుల సంఘం ర్యాలీ నిర్వహించింది. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గణేష్, జిల్లా సహాయకార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ, ప్రతి డప్పు కళాకారుడికి నివాస భూములు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాక, ప్రతి ఏటా "డప్పు పండగ"ను అధికారికంగా నిర్వహించి, ఈ కళను ప్రోత్సహించాలని కోరారు. ఈ ర్యాలీలో కొత్తూరు మండల సంఘానికి చెందిన పలువురు ప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలి

**-యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబురావు**

**మందస, జులై 21(వార్త):** ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు లండ బాబురావు అన్నారు. యూటీఎఫ్ మందస మండల శాఖ ఆధ్వర్యంలో విస్తృత కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షుడు జగదీష్ బడిత్య అధ్యక్షతన మందస ఒడియా టీచర్స్ అసోసియేషన్ బిల్డింగ్ లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు బాబురావు మాట్లాడుతూ బోధనేతర కార్యక్రమాలైన మెగా పీటీఎం, యోగ, స్వచ్ఛఆంధ్ర, శాస తదితర ఆన్లైన్ అప్లోడింగ్ కార్యక్రమాలతో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురి చేస్తున్నారని, దీంతో విద్యార్థులు బోధనాభ్యసనకు దూరమవుతున్నారన్నారు. జిల్లా కార్యదర్శి గున్న రమేష్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయకపోగా 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ కూడా అమలు చేయలేదన్నారు. రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు మాట్లాడుతూ 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జగదీష్, దాసరి శ్వరరావు మాట్లాడుతూ 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ రావాలని కోరుతున్నామని, దీనికై ఐక్యవేదికను నిర్మించే పని కూడా యూటీఎఫ్‌గా చేస్తుందని, ఇప్పటికే మనం జేఏసీలో ఉన్నామని, ఇది డిమాండ్ గా పెట్టామన్నారు. యూటీఎఫ్ కూడా పోరాటాన్ని కచ్చితంగా ముందుకు తీసుకెళుతుందని, ఆగస్టులో పోరాటానికి పిలుపునిస్తున్నామన్నారు. ఇదే ప్రధాన ఎజెండాగా కూడా పెట్టి ముందుకు తీసుకెళ్తామని, ఏదైనా ఐక్య ఉద్యమాల ద్వారానే ఈ సమస్యను సాధించగలమన్నారు. కార్యక్రమంలో జిల్లా పూర్వపు కార్యదర్శి రాజాన పరమేశ్వర రావు, జిల్లా అకాడమిక్ సెల్ కో కన్వీనర్ కంచరాన మాధవరావు, మండల సహా అధ్యక్షులు ప్రియాంక మహారాణా, గంట గోపాల కృష్ణ, మండల పూర్వపు అధ్యక్షుడు పిన్నింటి కొండల రావు, జిల్లా కౌన్సిలర్లు ధర్మాపు కిరణ్, లావేటి జానకి రావు, అరుణ్ కుమార్ పాడి, ప్రవీణ్ ప్రధానో, కాసం శ్రీనివాసరావు, సత్యానంద బెహరా పాల్గొన్నారు.






## పెండింగ్ హౌసింగ్ బిల్లులు చెల్లించాలి

**కొత్తూరు, జులై 21 (వార్త):** రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రాంతాల్లో పెండింగ్‌లో ఉన్న హౌసింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఈరోజు కొత్తూరు మండల హౌసింగ్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఎ.ఇ. యం.మోహనరావు గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం నిమ్మక అప్పన్న మాట్లాడుతూ గత కొంతకాలంగా హౌసింగ్ బిల్లులు పెండింగ్‌లో ఉండడంతో లబ్ధిదారులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం తక్షణమే బిల్లులు విడుదల చేయాలి అని పేర్కొన్నారు. ఈ ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సిర్ల ప్రసాద్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో పురుషోత్తం, పి.జమున, సింహాచలం, గంగారావు, రాజయ్య, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నవధాన్యాల పంటకోత విజయవంతం




**కొత్తూరు, జులై 21 (వార్త):** మాకవరంలో ప్రకృతి వ్యవసాయ విధానంలో భాగంగా నవధాన్యాల పంటకోత ప్రయోగం విజయవంతంగా నిర్వహించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ పూజారి సత్యనారాయణ ఆదేశాల మేరకు, డివిజన్ ఎంటీ సూర్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. పొత్రకొండ శేషగిరి తన పొలంలో 30 రకాల నవధాన్యాలు కలిపి 12 కేజీల కీట్స్ విత్తనాలను విత్తారు. 43 రోజుల తర్వాత, 46.450 కేజీల పచ్చిరొట్ట దిగుబడి నమోదైంది. ఇది ఒక ఎకరానికి సుమారుగా 7 టన్నుల పచ్చిరొట్ట అందించగలదని ఎంటీ సూర్యనారాయణ తెలిపారు. ఈ ప్రయోగం ద్వారా కలుపు మొక్కలు పెరగకుండా నిరోధించగలమని, భూమి మెత్తగా మారి ప్రధాన పంటలకు అవసరమైన అన్ని రకాల పోషకాలు అందుతాయని పేర్కొన్నారు. దీని వల్ల అధిక దిగుబడి సాధించడంతో పాటు ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి, పూనమ్, ప్రమీల, రైతు శేషగిరి పాల్గొన్నారు.

# తనయుడి విగ్రహం కట్టించిన తండ్రి



**ఇచ్ఛాపురం, జులై 21(వార్త):** పున్నామ నరకం నుంచి తప్పించల్సిన కొడుకు తన కంటే ముందే దైవం వద్దకు చేరుకోవడం తో ఆ తల్లిదండ్రులు బాధ వర్ణనాతీతం. చేతికి అంది వచ్చిన కొడుకు ఆకస్మిక మరణం ఆ కుటుంబాన్ని దుఖః సాగరంలో ముంచింది. తన కుమారుడు జ్ఞాపకార్థం ఆ తల్లి తండ్రులు విగ్రహం కట్టించారు. అంతే కాదు ఆ విగ్రహాన్ని కి పూజలు చేసి ప్రతిష్టించారు. స్థానిక బెల్లు పడ కి చెందిన మాజీ సైనికోద్యోగి తిప్పన రమణా రెడ్డి దానంపేట లో నివాసం ఉంటున్నారు. అతనికి భార్య రాణి, కుమారుడు ధనుష్ రెడ్డి అలియాస్ విగ్నేష్ రెడ్డి కుమార్తె లు అంజు మంజు ఉన్నారు. కుమారుడు ధనుష్(19) బి టెక్ రెండో సంవత్సరం చదువుతుండగా గత ఏడాది అకస్మాత్తుగా అనారోగ్యం కి గురి కావడం తో విశాఖపట్నం ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రథమ వర్ధంతి సందర్భంగా కుమారుడు విగ్రహం చేయించి ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ భారతి విద్య సంస్థలు చైర్మన్ చాట్ల తులసీ దాస్ రెడ్డి, నీలాపు ఢిల్లీ,తిప్పన భాస్కర్ రెడ్డి, చిరంజీవి రెడ్డి,కుర్మారావు రెడ్డి, మేఘనాథం రెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## వంశధార జలాలు పోరాటంతోనే సాధ్యం

**మందస, జులై 21(వార్త):** వంశధార జలాలు సాధించాలంటే పోరాటమే శరణ్యమని వంశధార సాగునీరు సాధన కమిటీ నాయకులు అన్నారు. మందస మండలంలోని పలు గ్రామాల్లో నాలుగైదు రోజులుగా పర్యటిస్తూ, రైతులను చైతన్యం చేస్తున్నారు. దేవపురం, నర్సింగపురం, ఛత్రపురం, డిమిరియా గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో వారు మాట్లాడుతూ ప్రజలు, రైతులు సహకారంతోనే వంశధార జలాలు సాధించగలమన్నారు. మరో ఉద్యమానికి రైతులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అధ్యక్షుడు మార్పు మన్మథరావు, ఉపాధ్యక్షుడు ధర్మార్పు వెంకటరావు, కొర్ల హేమారావుచౌదరి, నల్ల హడ్డి, దుంపల వైకుంఠరావు, మజ్జి రమణ, ఉగ్రిపిల్లి సోమనాథం, కొవ్వూరు దశరధి, రైతులు పాల్గొన్నారు.







## పద్మనాభంకు సన్మానం

**ఇచ్ఛాపురం, జులై 21(వార్త):** మండల తెలుగుదేశం అధ్యక్షుడు లోపింటి పద్మనాభం ని సోంపేట తెలగ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కొర్ల, బేసి రామచంద్ర పురం, కంచిలి, బెల్లు పటియా,బైరి పురం, పోలేరు తదితర గ్రామాల తెలగ కులస్తులు పద్మనాభం ను ఘనంగా సన్మానించారు.

## పశు మాంసం పూడ్చివేసిన పోలీసులు



**మందస, జులై 21(వార్త):** మందస మండలంలోని బిన్నళమదనాపురం గ్రామం సమీపంలో జాతీయ రహదారిపై పశు మాంసం అక్రమంగా తరలిపోతుండగా, మందస ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించి పట్టుకున్నారు. జాతీయ రహదారిపై బిన్నళమదనాపురం గ్రామం సమీపంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా.. అనుమానస్పదంగా కోల్ కతా నుంచి విశాఖపట్నం వెళ్తున్న కంటెయినర్ ఆపి తనిఖీ చేశారు. ఏపీ39టీఎఫ్ 5106 అనే ఈ వాహనంలో సుమారు 5టన్నుల పశు మాంసం రవాణా అవుతున్నట్టు గుర్తించారు. డ్రైవర్ రాజమండ్రికి చెందిన వెంకన్నగా పోలీసులు గుర్తించారు. ఎస్ఐ కృష్ణప్రసాద్ కేసు నమోదు చేసి, దర్యాప్తు చేశారు. కేసు కోర్టుకు వెళ్లగా.. సోంపేట కోర్టు ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న పశుమాంసాన్ని మందస శివార్లో గల స్మశానం సమీపంలో ఎస్ఐ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో పూడ్చివేశారు.

# పీజీఆర్ఎస్‌లో 13 దరఖాస్తుల స్వీకరణ

**- మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు**

**పలాస, జులై 21(వార్త):** పీజీఆర్ఎస్‌కు 13 దరఖాస్తులు వచ్చాయని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు వెల్లడించారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ )కార్యక్రమం లో టిడ్కో ఇండ్ల మంజూరు, బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్, మంచినీటి పైప్ లైన్ వంటి పలు సమస్యలపై మొత్తం 13 దరఖాస్తులు రాగా అందులో టిడ్కో ఇండ్ల మంజూరు కొరకు -1, బర్త్ సర్టిఫికెట్ ల కొరకు -3, డెత్ సర్టిఫికెట్లు కొరకు-04, మంచినీటి పైప్లైన్ కొరకు-5 దరఖాస్తులు అందినట్లు కమీషనర్ తెలియజేశారు. టిడ్కో ఇండ్ల కొరకు ఉన్న సమస్యలు పై ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, ప్రభుత్వం నుండి తగిన మార్గ దర్శకాలు వచ్చిన వెంటనే టిడ్కో ఇండ్ల దరఖాస్తులు పరిష్క రించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలియజేసారు.




## బోర్ వెల్ ఫ్లాట్‌ఫాం నిర్మించిన కౌన్సిలర్

**ఇచ్ఛాపురం, జులై 21(వార్త):** మున్సిపాలిటీ పరిధి 22 వార్డు బాసుదేవ్ పేటలో తాగునీటి బోరు మరమ్మతులకు గురైంది. మున్సిపల్ సిబ్బంది మెటీరియల్ సరఫరా చేశారు.కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేయించి, ఫ్లాట్‌ఫాం నిర్మించారు. వీధి ప్రజలు కౌన్సిలర్ దిలీప్‌ని అభినందించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## పశువుల అక్రమ రవాణా



**మందస, జులై 21(వార్త):** మందస మండలంలోని కుంటికోట సమీపంలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని ఎస్ఐ కె.కృష్ణప్రసాద్ అడ్డుకున్నారు. ఈ ప్రాంతంలో కొనుగోలు చేసి, ఎటువంటి అనుమతుల్లేకుండా అక్రమంగా తరలిస్తుండగా.. స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ కృష్ణప్రసాద్ చెప్పారు. తొమ్మిది పశువులను అలమండ సంతకు తీసుకెళ్తున్నట్టు గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితమే 5టన్నుల పశు మాంసాన్ని ఎస్ఐ కృష్ణప్రసాద్ పట్టుకున్నారు. ఈ పశువులను గరివిడి మండలంలోని గజ్జలవలస గోశాలకి తరలించామని ఎస్ఐ కృష్ణప్రసాద్ చెప్పారు.



## మెరుగైన వైద్య సేవలందించండి

**పలాస, జులై 21(వార్త):** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష వైద్య సిబ్బందిని కోరారు ఈ మేరకు సోమవారం పలాస ప్రభుత్వా ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు అందుబాటులో ఉండి సక్రమ పద్ధతిలో వైద్య సేవలను అందించి, పలాస ప్రాంత ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించాలన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ప్రవర్తించే తీరుతోనే వ్యాధి సగం నయం అయిపోవాలని అన్నారు. ఆసుపత్రికి కావలసిన సామాగ్రిని ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆసుపత్రిని పేదల పాలిటీ వరముగా తీర్చిదిద్దాలని వైద్యులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కమిటీ సభ్యులు దడియాల నరసింహులు,, సవర రాంబాబు, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు వైద్యాధికారులు కె మోహనబాబు, టీ పాపినాయుడు, ఎ వి ఎన్ సుశీల,చిన్నంనాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## డిమాండ్లను పరిష్కరించండి



**పలాస, జులై 21(వార్త):** గత ఐదు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న పారిశుధ్య కార్మికుల సమ్మెపై సోమవారం పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలోని పారిశుధ్య కార్మికులు కమిషనర్ నడిపేన రామారావుకు విజ్ఞాపన పత్రం అందించారు. వినతిపత్రం ఇచ్చేందుకు ముందుగా పారిశుధ్య కార్మికులు కాశిబుగ్గ పట్టణం నుండి పలాస మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి కమిషనర్ ని కలవడం జరిగింది. గత సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాలను అమలు చేయాలని, చనిపోయిన, రిటైర్ అయిన కార్మికుల కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులు గ్రాట్యూటీ చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని, పెరిగిన పట్టణాలకు తగ్గట్లు గా కార్మికులను భర్తీ చేయాలని, కనీస వేతనం రూ.26,000/- చెల్లించాలని కమిషనర్ కి పారిశుధ్య కార్మికులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎన్ గణపతి, మురుగన్, వెంకట్, ఎస్.రవి, నాగవంశం దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## భోల్ భం భక్తులకు గాయాలు

**ఇచ్ఛాపురం, జులై 21(వార్త):** ఒడిశా పర్లాఖిముండి కి చెందిన భోల్ భం భక్తులు బాహుదా నది కి పవిత్ర జలాలు కోసం పాదయాత్ర చేస్తూ వస్తుండగా ద్విచక్ర వాహనం గుంపు ను ఢీకొట్టింది. దీంతో ముగ్గురు భక్తులకు గాయాలయ్యాయి. వీరిని ప్రభుత్వాస్పత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. తమకు న్యాయం చేయాలని భక్తులు స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు.

## సచివాలయ ఉద్యోగులకు వీడ్కోలు

**కొత్తూరు, జులై 21(వార్త):** మండలంలోని ఒండ్రుజోల గ్రామ సచివాలయం విధులు నిర్వహించి బదిలీ అయిన సచివాలయ ఉద్యోగులకు వీడ్కోలు పలికి వారి స్థానంలో కొత్తగా వచ్చిన ఉద్యోగులకు స్వాగత కార్యక్రమాన్ని సామాజిక వేత్త బామిడి రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బదిలీ అయిన ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలుపుతూ వారికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కొత్తగా వచ్చిన సిబ్బందిని గ్రామస్తులు హర్షాతిరేకాలతో స్వాగతించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి గంధవారపు నాగేంద్ర, నీటి సంఘం అధ్యక్షులు భామిడి సుందర్ రావు, విద్యా కమిటీ చైర్మన్ నిమ్మగడ్డ కోటేశ్వరరావు, కూటమి నాయకులు పడాల నాగ భూషణం, గంధవారపు కృష్ణ, రేగాన తిరుపతి రావు, జంక శంకర్రావు, నిమ్మగడ్డ తెజేశ్వరరావు, పట్టా శ్యాంసుందర్, రేగాన ఆదినారాయణ, కొరనన అమ్మనాయుడు, సనపతి గురినాయుడు మరియు గ్రామ ప్రజలు, సచివాలయ సిబ్బంది పెద్దఎత్తున హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అంగన్వాడీలకు ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలి






**పలాస, జులై 21(వార్త):** అంగన్వాడీలకు పని భారం పెంచి, లబ్దిదారులకు ఇబ్బందులు పెట్టె యఫ్ ఆర్ యస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాశీబుగ్గ ఐ సి డి యస్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు ధర్నా చేపట్టారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి పార్వతికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి యన్ గణపతి, అంగన్వాడీ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు యం మంజులా కుమారి, బి సునీత తదితరులు మాట్లాడుతూ సరైన సెల్ ఫోన్లు ఇవ్వకుండా, నెట్ సౌకర్యం కల్పించకుండా రక రకాల యాప్ లు పెట్టి పనిచేయమనడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. అటు లబ్దిదారులు నుండి కూడా ప్రతి సారి ఫేస్ మ్యాచింగ్ అవకపోవడం వల్ల ఆధార్ అప్ డేట్, ఇ కె వై సి లాంటి వి ప్రతి సారీ చేయించుకోవడం ఇబ్బంది పడి అంగన్వాడీలపై విసుగుకొని చీవాట్లు పెడుతున్నారని తెలిపారు. ఇటువంటి విధానం ఎత్తి వేయాలని, డిమాండ్ చేశారు. దీనివల్ల పని జరగలేదని అంగన్వాడీలపై వత్తిడి పెంచి జీతాలు కోత విధించడం, అధికారులు నోటికి వచ్చిన దూర్భాషలాడడం చేస్తూ అంగన్వాడీలను దొషులుగా చిత్రీకరిస్తున్నారని అన్నారు. ఈ అదనపు యాప్ లు రద్దు కోసం మరిన్ని ఆందోళనలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ ప్రతినిధులు డి సునీత,ఆర్ భవాని, బి నిర్మల, జి నారాయణి, యు దానమ్మ, ఆర్ అరుణ,పి గన్నెమ్మ పి కళ్యాణి, జ్యోతితో పాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.

**కొత్తూరు, జులై 21(వార్త):** ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కొత్తూరు సిడిపిఓ కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమాన్ని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కొత్తూరు ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. యూనియన్ నాయకులు కె.వి. హేమలత, యస్. అనురాధ, కె. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమస్యలు తీరతాయని ఆశించాం. కానీ పరిస్థితి పొయ్యి మీద నుంచి పెనం మీద పడినట్లయిందని. ఎఫ్ఆర్ఎస్ యాప్ కారణంగా పోషకాహారం సరఫరాలో జాప్యం అవుతోందని. సర్వర్ సమస్యలు, నెట్‌వర్క్ అంతరాయం వలన లబ్ధిదారులకు నష్టమవుతోంది. అంగన్వాడీలు మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు అని ఆవేదన వ్యక్తంచేశారు. నాలుగేళ్ల క్రితం ప్రభుత్వం పంపిని చేసిన ఫోన్లు పనిచేయక పోవడంతో వాటి స్థానంలో 5%+% ట్యాబ్‌లు ఇవ్వాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలన్న హామీపై ఇప్పటివరకు స్పష్టత లేదని విమర్శించారు.అంగన్వాడీ సిబ్బందికి వితంతు మరియు ఒంటరి మహిళల పెన్షన్లు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. 42 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలు అమలయ్యేలా చూడాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు యస్. ధనలక్ష్మి, జలజాక్షి, నీరజ, లక్ష్మి, శ్రీలత, బోడమ్మ, విజయ, అమ్మాయమ్మ, నాయకుడు పి.కృష్ణ, ప్రజాసంఘాల నేత శిర్ల ప్రసాద్ పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే మత్స్యకారుల అభివృద్ధి



**పలాస, జులై 21(వార్త):** కూటమి ప్రభుత్వం తోనే మత్స్యకారుల అభివృద్ధి సాధ్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సోమవారం వజ్రపుకొత్తూరు మండలం హుకుంపేట లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకార గ్రామాలు తెలుగు దేశం ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందాయని గుర్తు చేశారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజలంతా ఐకమత్యంతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో సహకరిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వజ్రపుకొత్తూరు పిఎసిఎస్ చైర్మన్ కణితి సురేష్ చౌదరి, పీరికట్ల విఠల్, ఎఎంసి చైర్మన్ మల్లా శ్రీనివాసరావు, సూరాడ మోహనరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఖరీఫ్‌లో మెళకువలు పాటించాలి

**ఇచ్ఛాపురం, జులై 21(వార్త):** మండలంలో ఖరీఫ్ వ్యవసాయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. సాధారణంగా వరి సాగు విస్తీర్ణం 3130 హెక్టార్లు కాగా, ఈ ఏడాది 100 శాతం నర్సరీ వితరణ పూర్తయింది. ఇకపై వ్యవసాయ కాలప్రమాణాలను అనుసరించి నాట్లు చేపట్టే ప్రక్రియ సాగుతోంది. అదనంగా ప్రత్యక్ష వితరణ ప్రక్రియలో 1.21 హెక్టార్లు, ఇప్పటివరకు నాట్లు విస్తీర్ణం 65.56 హెక్టార్లు.పూర్తైనట్లు వ్యవసాయ అధికారి అజయ్ కుమార్ చెప్పారు.జూన్ 1 నుండి ఇప్పటివరకు సాధారణ వర్షపాతం 274 మి.మీగా ఉండాల్సి ఉండగా, వాస్తవ వర్షపాతం 191 మి.మీ మాత్రమే నమోదు కావడంతో 29 శాతం వర్షపాతం లోపం కనిపిస్తోంది. ప్రస్తుతానికి నర్సరీలు సంతృప్తికరంగా పెరిగాయని అన్నారు. అత్యధిక ఉష్ణోగ్రతల కారణంగా రైతులు నర్సరీల్లో 2 శాతం యూరియా ద్రావణం (200 గ్రాముల యూరియా / 10 లీటర్ల నీరు) పిచికారీ చేయాలని. అలాగే, ఐరన్ లోపం ఉన్న చోట్ల ఫెరస్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారీ చేయడం ద్వారా మొక్కల ఎదుగుదల మెరుగుపడుతుందని అన్నారు. ఇప్పటికే బుర్జపాడు మరియు బిర్లాంగి గ్రామాల్లో సుమారు 120 ఎకరాల్లో నాట్లు పూర్తయ్యాయి. నాట్లు చేసిన వెంటనే కలుపు నివారణ చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం ప్రీ-ఎమర్జెన్స్ కాలంలో ప్రీటిలాచ్లోర్ లేదా పైరాజోసల్ఫాన్ ఎథైల్ వేపనను సకాలంలో చేయడం ద్వారా కలుపు నియంత్రణ



సాధ్యమవుతుందని అన్నారు. రైతులు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ, నర్సరీలు మరియు నాట్లు చేసిన పొలాల్లో తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

# మిధున్‌రెడ్డి అరెస్టు అక్రమం



**మందస, జులై 21(వార్త):** వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అక్రమమని ఆ పార్టీ మందస మండల నాయకులు తీవ్రంగా ఖండించారు. మందస మండల వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యవర్గం సమావేశం వీరగున్నమ్మపురంలో మండల పార్టీ అధ్యక్షుడు దల్లి జానకిరెడ్డి అధ్యక్షతన జరిగింది. గ్రామ స్థాయిలో నిర్వహించాల్సిన బాబు ష్యూరీటి-మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వ హణపై సమావేశంలో చర్చించారు. కార్యక్రమంలో ఎంపీపీ డొక్కరి దానయ్య, మండల యువజన విభాగం అధ్యక్షుడు శానాపతి కిషోర్ కుమార్, మండలంలో పార్టీ వివిధ అనుబంధ విభాగాలు, అధ్యక్షులు, సీనియర్ నాయకులైన చింతాడ గణపతి, పులారి పితాంబరం, బత్తిని లక్ష్మణ్, సురేష్ పాణిగ్రాహి, గోపాల్, వైకుంఠరావు, సొర డిల్లీరావు, దువ్వ జగదీష్, బృందా, హరికృష్ణ, బత్తిన వెంకట్, మామిడి కృష్ణారావు, సార రవి, బాడ జగన్నాయకులు, జయరాం, గుంపు జగదీష్, మందస సర్పంచ్ ప్రతినిధి చెరుకుపల్లి లక్ష్మణమూర్తి, మద్దిల రామారావు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా అప్పలనాయుడు, గోవిందరావు

**రణస్థలం, జులై 21(వార్త):** శ్రీకాకుళం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షునిగా రావాడకు చెందిన లంక అప్పలనాయుడు నియమితులయ్యారు. ఈయన ఇంతవరకు రణస్థలం మండల అధ్యక్షులుగా పనిచేశారు. ఎమ్మెల్యే ఎన్ఈఆర్ గెలుపులో కీలకపాత్ర పోషించారు. ఆయనకు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

**సరుబుజ్జిలి, జులై 21(వార్త):** శ్రీకాకుళం జిల్లా బీజేపీ ఉపాధ్యక్షునిగా గోవిందరావును నియమించారు. ఈయన ఇంతవరకు సరుబుజ్జిలి మండల అధ్యక్షులుగా పనిచేశారు. ఆయనకు మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.



# సంతబొమ్మాళి-బోరుభద్ర మధ్య ప్రయాతన

**- బురద కూపంగా మారిన డీపీయన్ రోడ్డు**

**సంతబొమ్మాళి, జులై 21(వార్త):** ఇక్కడ కనిపిస్తున్న రోడ్డు ఒకప్పుడు తారు రోడ్డె సంతబొమ్మాళి కోవెల జంక్షన్ నుంచి బోరుభద్రకు వెళ్లే ఈ రహదారి సింగల్ రోడ్డు. నిత్యం ఈ దారి వెంబడి బస్సులు, ఆటోలు, ట్రాక్టర్ లు ద్విచక్ర వాహనాలు తిరుగు తుండేవి అయితే ఇటీవల కాలంలో వళ్లెవలస కొండ నుంచి గ్రావెల్ ని వడ్డివాడ మీదుగా మూలపేట పోర్టు రోడ్డు



కోసం టిప్పర్లు తో తరలించేవారు. దీనితో హెవీ లోడు తో టిప్పర్లు తిరగడంతో ఈ తారురోడ్డు కుమిలి పోయి పెద్ద గుంతలు పడ్డాయి. దానిని కప్పేందుకు పోర్టు మజమాన్యం ఈ గుంతలలో ఇటీవల కంకర మట్టి వేసి వదిలేసారు. ప్రస్తుతం ఈ టిప్పర్లు ఈ రహదారి వెంబడి కాకుండా సంతబొమ్మాళి మీదుగా సవరపేట లో రూట్ లో తిరుగుతున్నాయి. అయితే గత రెండు రోజులు గా కురిసిన వర్షాలకు బురద కూపంగా మారి సుమారు 150 మీటర్ల రహదారి దాటాలంటే సర్కస్ ఫీట్స్ చేయాల్సిన వస్తుంది. గత రెండు రోజులుగా పలువురు వాహన చోదకులు జారీ పోయి బోల్తా పడ్డారు. సంతబొమ్మాళి మండలం లో ఒక రహదారి ఇంత దారుణంగా ఉంటే స్థానిక నాయకులు కనీసం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టిలో పెట్టడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఈ రోడ్డు దుస్థితి మంత్రి దృష్టికి వెళితే ఆయన తక్షణమే స్పందించి వెంటనే మరమ్మత్ పనుల కోసం అధికారులను ఆదేశిస్తారని స్థానికులు అంటున్నారు. ఎందుకంటె సంతబొమ్మాళి-కోటబొమ్మాళి రహదారి దుస్థితి ని స్వయంగా చూసిన మంత్రి వెంటనే



అధికారులను ఆదేశించి 24 గంటలలో మరమ్మత్ పనులు చేపించారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు మంత్రి దృష్టికి ఈ రోడ్డు దుస్థితి తీసుకు వెళ్లాలని పలువురు కోరుతున్నారు. అలాగే పోర్టు అధికారులు చొరవ చూపి పాలేశ్వరస్వామి ఆలయం రహదారి మరమ్మత్ పనులకు వాడిని మెటల్ గ్రావెల్ వేసి బురద కూపం నుంచి విముక్తి కల్పించాలని వాహన చోదకులు, స్థానికులు కోరుతున్నారు.

# చంద్రన్న సంచార చికిత్స సద్వినియోగం చేసుకోవాలి

**వజ్రపుకొత్తూరు/ సంతబొమ్మాళి, జులై 21(వార్త):** చంద్రన్న సంచార చికిత్స ను సద్వినియోగం చేసుకోవాలని గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ డి. వినయ్ కుమార్ సూచించారు. వైద్య ఆరోగ్య రంగాన్ని మరింత పటిష్టం చేసే దిశగా దేశం గర్వించదగ్గ బృహత్తర కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం "చంద్రన్న సంచార చికిత్స" శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి పూడి జగన్నాథపురం - రొయ్యపాడు గ్రామంలో సోమవారం వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా రొయ్యపాడులో సుమారుగా 20 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు, పిల్లలను, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులైన బీపీ, షుగర్ థైరాయిడ్, జ్వరాలు పడిన వారికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులు బారిన పడి మంచంకి పరిమితైన ఉన్న వ్యాధిగ్రస్తుల ఇంటికి వెళ్లి వైద్య పరీక్షలు చేసి సూచనలు సలహాలు అందించారు. గ్రామస్తులకు పరిసరాల శుభ్రత,



వ్యక్తిగత పరిశుభ్రత, వ్యాధులు బారిన పడకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య సిబ్బంది ద్వారా తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలు చంద్రన్న సంచార చికిత్స ద్వారా అందిస్తున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ కోరారు. అలాగే నేడు ( మంగళవారం) దేవునల్తాడ లో చంద్రన్న సంచార చికిత్స సద్వినియోగం చేసుకోవాలని పరిసర ప్రాంత ప్రజలకు ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి ఎన్. లలిత , వైద్య సిబ్బంది 104 వాహన సిబ్బంది ఆశలు తదితరులు పాల్గొన్నారు.

# అపూర్వం - అద్వితీయం

**-కనులపండువగా 125వసంతాల వేడుకలు**

**మందస, జులై 21(వార్త):** శ్రీరాజా శ్రీనివాస స్మారక జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల 125వ వసంతోత్సవం వైభవంగా జరిగింది. ఈ విద్యాలయంలో చదువుకుని ఎక్కడెక్కడో ఉన్న పూర్వ విద్యార్థులు పాఠశాలకు చేరుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు కూడా వచ్చారు. తాము చదివిన పాఠశాలలో అంతా మళ్లీ కలుసుకోవడంతో పండగ వాతావరణం నెలకొంది. అందరూ ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. పాత రోజులు నెమరువేసుకున్నారు. ఉపాధ్యాయులతో తిన్న చీవాట్లు, తరగతి గదుల్లో చేసిన అల్లర్లు గుర్తుకు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ఫోటోలను తీసుకున్నారు. ఐదేళ్ల పాటు చదువుకున్న కాలంలో పడిన కష్టాలు, సుఖాలను పంచుకున్నారు. అప్పటి స్కూల్ నేడు సంతరించుకున్న అందాన్ని ఆస్వాదించారు. మందస శ్రీ రాజా శ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులుగా సాగిన 125 సంవత్సరాల మహోత్సవాలు ఆదివారం విజయవంతంగా ముగిశాయి. ఈ మహోత్సవాలు ఓ అరుదైన సంఘటనగా నిలిచాయని పూర్వ విద్యార్థుల సంఘం వ్యవస్థాపకులు ప్రొఫెసర్ డాక్టర్ పట్నాల మోహనరావుఆచారి అన్నారు. మజ్జి లక్ష్మీభవాని, గిన్ని తిరుపతిరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాంస్కృతిక బృందం దేశభక్తితో కూడిన నృత్య గీతాల ప్రదర్శనలు సభను అలరించాయి. కొంచాడ ప్రసాద్, గణేష్ సాహు నిర్వహణ సారథ్యం వహించారు. పాఠశాల శిధిల భవన పునర్నిర్మాణంలో కృషి చేసిన పట్నాల మోహనరావు ఆచారిని, ఎంతో నైపుణ్యంతో పనిచేసిన కార్మికులకు, పాఠశాల భవన పునర్నిర్మాణ పనులను సమన్వయం చేస్తూ పర్యవేక్షణ చేసిన శిస్టు సోమనాథం, మామిడి కోదండరావులకు, లక్షల రూపాయలను విరాళాలుగా అందించిన దాతలకు, పాఠశాల ఉత్సవ జ్ఞాపికలను అందిస్తూ కమిటీ




సత్కరించింది. కార్యక్రమంలో మందస ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పూర్వ విద్యార్థులు శానాపతి కిషోర్ కుమార్, సిందిరి జగన్, సీహెచ్ లక్ష్మణమూర్తి, దుర్గాప్రసాద్ పాణిగ్రాహి, ఇప్పిలి కేశవరావు, వడ్డి చంద్రశేఖర్ తదితర అనేకమంది పూర్వ విద్యార్థులుగా పాల్గొని కార్యమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్బంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అందరి ఆనందాన్ని చిరుజల్లులు తోడయ్యాయి. వరుణుని రాకతో పూర్వ విద్యార్థులు హాయిగా గడిపారు. ముగింపు సందర్భంగా పలువురిని సన్మానించారు.








## జిల్లా వీఆర్వో సంఘ అధ్యక్షుడిగా వేణుగోపాలరావు

**కొత్తూరు, జులై 21 (వార్త):** శ్రీకాకుళం జిల్లా వీఆర్వో సంఘ అధ్యక్షుడిగా పోలాకి మండలానికి చెందిన ప్రగడ వేణుగోపాలరావు ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని విఆర్వో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారెళ్ళ అప్పలనాయుడు సోమవారం నాడు వెల్లడించారు. ఈ సందర్భంగా టెక్కలిలో జరిగిన నూతన జిల్లా కార్యవర్గ సమావేశంలో, వసప వీఆర్వోగా విధులు నిర్వహిస్తున్న కొత్తూరు మండలానికి చెందిన గిరీష్ కుమార్ పట్నాయక్‌ను జిల్లా సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన అనంతరం, వేణుగోపాలరావు మాట్లాడుతూ, వీఆర్వోలకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి సంఘం కృషి చేస్తుంది. హక్కుల కోసం పోరాడతాం అని తెలిపారు. అనంతరం సంఘ సభ్యులు, విఆర్వోలు ఆయనను సత్కరించారు. అలాగే గిరీష్ కుమార్ పట్నాయక్ ఎన్నికపై కొత్తూరు మండల విఆర్వోలు అభినందనలు తెలిపారు. కొత్త కార్యవర్గం బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## ప్రజలను మోసగించిన చంద్రబాబును నిలదీయండి



**సంతబొమ్మాళి, జులై 21(వార్త):** హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించిన చంద్రబాబును గట్టిగా నిలదీయాలని వైసీపీ నాయకులు కోరారు. సోమవారం కాపు గోదాయవలస, చిన్నతుంగాం, తాళ్లవలస పంచాయతీల్లో బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమంపై ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చండని అడిగితే ప్రతిపక్ష పార్టీ నాయకులు పై కక్ష సాధింపు చర్యలకు ప్రభుత్వం పూనుకోవడం ఎంతవరకు సమంజసమన్నారు. సర్పంచులు, ఎంపీటీసీలు తమ నిధులను, విధులను నిర్వహించకుండా ప్రభుత్వం అడ్డుకున్నదని, దీంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు జరగక పాలన కుంటుపడిందని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే తప్పుడు కేసులు పెడుతున్నారని అన్నారు. ఈ బెదిరింపులకు, తప్పుడు కేసులకు భయపడే ప్రసక్తే లేదని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ప్రజల తరఫున పోరాటం సాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కెళ్ళి జగన్నాయకులు, స్థానిక సర్పంచ్ అంగ లక్ష్మీ జనార్ధన్, గున్న సుకన్య, స్థానిక ఎంపీటీసీ వాడరేవు జగది, మండల పార్టీ అధ్యక్షుడు బి.మోహన్ రెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు మేరుగు అప్పారావు, మార్పు నాగభూషణరావు, వాడరేవు రవి, అంగ మల్లేష్, డొక్కారి నీలకంఠం, వాడరేవు సింహాచలం, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వీజీపురంలో 'సుపరిపాలనకు తొలి అడుగు'



**మందస, జులై 21(వార్త):** వీరగున్నమ్మపురంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, క్లస్టర్ ఇన్‌చార్జి దాసరి తాతారావు ఆధ్వర్యంలో సుపరిపాలనకు తొలి అడుగు జరిగింది. పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్ళి, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. కార్యక్రమంలో చౌదరి మురళీకృష్ణ, బైరిశెట్టి గున్నయ్య, కొవ్వూరు తేజేశ్వరరావు, గుంట నారాయణరావు, గుంట రామకృష్ణ, కొవ్వూరు జోగారావు, మెట్ట మన్మధరావు, వాయిలపల్లి పాపారావు, గొర్లె చిన్నారావు, కర్రి రామచంద్రరావు, వాయిలపల్లి చలమయ్య, మెట్ట అప్పలస్వామి, మహిళలు పాల్గొన్నారు. .

## రెడ్డి నాగభూషణంకు ఘన నివాళి

**కొత్తూరు, జులై 21(వార్త):** మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతమ్మ భర్త, రెడ్డి నాగభూషణం 5వ వర్ధంతిని కొత్తూరులో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయన సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు, చింతాడ సూర్యనారాయణ, బిట్-2 సర్పంచ్ యార్లంకి ధర్మారావు, వి.లక్ష్మినారాయణ, సర్పంచ్ రంజిత్, సర్పంచ్ బాలకృష్ణ, పి.యతిరాజు, దులి అప్పన్న,




Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546